# కనకదుర్గమ్మ వారికి విశేషపూజలు



వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## భువనగిరి పల్లె లో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం దృశ్యం



# కిలాడీ లేడీ అరెస్ట్

**- రూ.22.32లక్షలు విలువ చేసే 31 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం- డీఎస్పీ మురళీధర్**

ప్రొద్దుటూరు క్రైం, మే 24, ప్రభాతవార్త:
ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన దొంగతనాలకు సంబంధించిన నేరస్థుల గురించి సమాచారం సేకరించి మరియు వారిని పట్టుకొనేందుకు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ పర్యవేక్షణలో ప్రొద్దుటూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, స్సైలు మంజునాథ్, హైమావతి వారి సిబ్బంది నేరస్తులను గుర్తించి పటున్టకొనేందుకు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో శుక్రవారం గంగమ్మ ఆలయం వీధిలో ఆలయం వద్ద ముద్దాయి షేక్ జహరాను అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి రూ.22.32లక్షలు విలువ చేసే 31 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాన్లడుతూ ముద్దాయి మహిళలకు లోన్లు ఇప్పిస్తానని నమ్మబలికి వారిని ఇంటికి పిలిపించుకొని వారికి మాయ మాటలు చెప్పి వారి బ్యాగుల్లో ఉన్న తాళాలు తీసుకొని మళ్లీ ఇప్పుడే వస్తానని చెప్పి వారి ఇళ్లలో చోరీ చేసేదని బంగారును కరిగించి కొత్త ఆభరణాలు చేయించుకునే క్రమంలోనే ఆమె పోలీసులకు చిక్కిందన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ సిబ్బందిని అభినందించి వారికి రివార్డులు అందించేందుకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు.

# వేసవి ముగుస్తున్న బద్వేలులో నీటి కష్టాలు

- మూడు, నాలుగురోజులకోసారి నీళ్లు
- అలమటిస్తున్న పశువులు
- ఎక్కడేగాని కనపడని చేతిపంపులు
- కనుమరుగైన బావులు
- :ప్రత్యామ్నాయం ఏర్పాటుచేయని అధికారులు గగ్గోలు పెడుతున్న పట్టణవాసులు

బద్వేలు, మే 24 (ప్రభాతవార్త) :
వేసవి వచ్చిందంటే నీటికష్టాలు సర్వసాధారణంగా వచ్చే పరిస్థితి నుంచి నేడు వేసవిపూర్తి అయ్యే తరుణంలో బద్వేలులో నీటి కష్టాలు ప్రజలను గగ్గోలు పెట్టిస్తున్నాయి. మున్సిపాలిటీలోని 35వార్డులలో90వేల జనాభా ఉన్న ప్రజలకు మూడు ,రోజులకోసారి నీటిని సరఫరా చేస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించడమేకష్టతరంగా మారింది. బ్రహ్మంసాగర్‌లో నీరు తక్కువగా ఉన్నాయని గతంలో రెండు రోజులకోసారి నీటిని వదిలే అధికారులు నేడునాలుగురోజులు అయినా నీళ్లు వదలలేని పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీలోని 35 వార్డులలో బ్రహ్మంసాగర్ ప్రాజెక్టుకింద రూ.110 కోట్లతో 9 ఓవర్‌హెడ్ ట్యాంకులను ఏర్పాటు చేసి వాటిద్వారా ప్రజలకు నీరందిస్తున్నారు. మొదట్లో నిరంతరాయంగా ప్రతిరోజు నీరువచ్చేది. నేడు నీటి కష్టాలుపెరుగుతుండడంతో రాబోయే రోజులలో నీటి పరిస్థితి ఎలా ఉంటుందోనని పట్టణవాసులుభయపడుతున్నారు? మనుషులకు నీటి కష్టాలు ఏర్పడి ఇబ్బందులు పడుతుంటే మూగజీవాలు నీటికోసం అలమటిస్తున్నారు. పశువులను పెంచుకుంటున్న కొన్ని వార్డులలోని ప్రజలు వాటికి నీళ్లు సక్రమంగా అందించలేక ఆవేదన చెందుతున్నారు.నీటికోసం ప్రజలు డ్రమ్ములు ఏర్పాటు చేసుకుని వారి నిత్యావసరాలకు ఏర్పాటు చేసినప్పటికీ పశువుల దగ్గరకు వచ్చే సమయానికినీరు అందించలేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణంలోని 35 వార్డులలో పశువులను పెంచుతున్న అనేకవార్డులలోని మిద్దెలవారిపాళెం, కోటవీధి, అబ్బురాతివీధి, మంగళవీధి, అగ్రహారం,వల్లెలవారిపల్లె, తొట్టిగారిపల్లె, బోవిళ్లవారిపల్లె, బాకరాపేట,మడకలవారిపల్లెలలో ఉన్న పశువులకు నీళ్లు అందించలేకపోవడంతో వేసవి తీవ్రత ఎక్కువైపశువులు అలమటిస్తున్నాయి. బ్రహ్మంసాగర్‌నుంచి నీరు బద్వేలుకు రావలసి ఉంది. అక్కడ నీరు అడుగంటితే బద్వేలులో నీటి కష్టాలు తీవ్రమవుతాయి. బద్వేలు పట్టణానికి 90 లక్షల లీటర్ల నీరు అవసరం ఉండగా కేవలం70 లక్షల లీటర్ల నీటిని మాత్రమే తరలిస్తున్నారు. మిగిలిన20 లక్షల లీటర్ల నీటి కొరతతో ప్రజలు



అలమటిస్తున్నారు. ఎక్కడా కనపడని చేతిపంపులు... కనుమరుగైన బావులు: గతంలో ఈ పైపులైన్ నీరు సరఫరా లేని సమయంలో అన్ని ప్రాంతాలలోనివార్డులలో చేతి పంపులు, బావుల ద్వారా నీటి అవసరాలను ప్రజలు సమకూర్చుకునేవారు. నేడు ఎక్కడేగాని ఒక్కచేతిపంపుకూడా కనపడని పరిస్థితి.అక్కడక్కడా ఉన్న చేతి పంపులకు కూడా అధికారులు మరమ్మరతులు చేయకుండా వాటిద్వారా నీటిని సరఫరా చేయకుండా తొలగించివేశారు. దీనికితోడు గతంలో ఉన్న బావులు కూడా పూడిపోయాయి. బావుల ద్వారాతాగునీటి సరఫరాను గతంలో అందించిన సంఘనలు లేకపోలేదు. ఇప్పుడు నీటి కష్టాలు ఎదురవడంతో చేతి పంపులుబావులను గుర్తుచేసుకుంటున్నప్పటికీ అవి ఎక్కడేగాని లేవు.

### ప్రత్యామ్నాయం చేయని అధికారులు:

నీటి అవసరాలతో బద్వేలు పట్టణ ప్రజలు అలమటిస్తుంటే మున్సిపల్ అధికారులు ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. గతంలో అధికారులు నీటికష్టాలు వచ్చినపుడు ట్యాంకర్ల ద్వారా ప్రతి వార్డుకునీటిని సరఫరా చేసి నేడు ఒక్క ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేసిన దాఖలాలు లేవు. యుద్ధ ప్రాతిపదిక నీటి అవసరాలుతీర్చే పరిస్థితి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వలన వాటిపైన దృష్టి పెట్టడంలేదని ప్రజలు మండిపడుతున్నారు. గతంలోఎన్నడూ లేనివిధంగా వేసవి ఉండడం, నీటి అసరాలు ఎక్కువగా ఉండడంతో మూడు రోజులు నీటికోసం ఎదురు చూడాల్సినపరిస్థితి ఏర్పడింది. అలాగే బ్రహ్మంసాగర్ నుంచి పైపు లైన్ ఏర్పాటు కాకముందే బోర్ల ద్వారా నీటిని ప్రజలకు అందించేవారునేడు ఆ బోర్లు ఉన్నా వాటిని మరమ్మతులు చేసి నీరందిస్తే కొన్ని వార్డులలోని ప్రజలైనా నీటి కష్టాల నుంచి బయనపడేపరిస్థితి లేకపోలేదని పట్టణవాసులు అంటున్నారు. కానీ పన్నులు వసూలు చేసినంత వేగంగా ప్రజా అవసరాలు తీర్చడంలోఅధికారులు విఫలమవుతున్నారని మండిపడుతున్నారు.

## 25న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ నియామకం కోసం ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్ష

**- పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి**
**- డీఆర్వో సత్యనారాయణరావు**



రాయచోటి గ్రామీణ, మే 24, ప్రభాతవార్త:
ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్‌లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ నియామకం కోసం జిల్లాలో ఈనెల 25న నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని డీఆర్వో సత్యనారాయణరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబరులో ఏపీఎస్సీ ద్వారా జిల్లాలో 25న నిర్వహించే డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పరీక్ష కొరకు పరీక్షా కేంద్రాలలో చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో డీఆర్వో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మొత్తం 4 పరీక్షా కేంద్రాలలో 1011 మంది అభ్యర్థులకు ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పరీక్ష ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో అన్‌లైన్ పరీక్ష రాసేలా సంబంధిత అధికారులందరూ పరీక్ష జరిగేలా చూడాలని, అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కాలేజీ చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. ఆదిత్యా ఇంజినీరింగ్ కళాశాల, మదనపల్లి, మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, విశ్వం ఇంజినీరింగ్ కాలేజీ, కురబలకోట, భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ రామాపురం మండలం పరీక్షా కేంద్రాలని తెలిపారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో గోవిందు సింగ్, ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి, పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్యుత్తు, ఆర్టీసీ, కాలేజీ చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఏపీపీఎస్సీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

**డిఆర్వో గంగాధర గౌడ్**



కడప, మే 24 (ప్రభాతవార్త) :: "డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్" ఉద్యోగాల కోసం శనివారం జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై.. ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు పివి నవ జ్యోతి (సెక్షన్ ఆఫీసర్), ఎ. నాగలక్ష్మి (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్) లతో కలిసి డిఆర్వో గంగాధర గౌడ్ సమావేశం నిర్వహించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.

*జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు పట్టణాల పరిధిలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వివరాలు ఈ విధంగా ఉన్నాయన్నారు.*

*కడప నగర పరిధిలో 3 కేంద్రాలు..*

1) శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఉక్కాయపల్లె, చెన్నై- హైదరాబాద్ బైపాస్ రోడ్, కడప.
2) అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఆర్టీవో ఆఫీస్ వద్ద, ఊటుకూరు, కడప.
3) కె.ఓ.ఆర్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, తాడిగొట్ల, సికె దిన్నె, కడప.
4) కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, తాడిగొట్ల, సికె దిన్నె, కడప.
5) కె.ఎల్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఉమెన్), తాడిగొట్ల, సికె దిన్నె, కడప.

ప్రొద్దుటూరులో- రెండు కేంద్రాలు..

6) సాయి రాజేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాళ్ళమాపురం రోడ్, లింగాపురం, ప్రొద్దుటూరు.
7) చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పల్లవోలు, చాపాడు మండలం.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, ఏపీపీఎస్సీ పరీక్షల విధులు కేటాయించిన 7 మంది లైజెన్ ఆఫీసర్లు, 7 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అసిస్టెంట్ సెక్రటరీ, సెక్షన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసుర్లు, లైన్ అప్ డిపార్టుమెంట్లు(లేబర్, పోలీస్, మెడికల్, ఎపియస్ ఆర్టిసి, ఎపియస్ పిడిసియల్) శాఖల సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత నడుమ కౌంటింగ్

**ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహిస్తున్నాం..! రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు, ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్**



రాయచోటి, మే 24 (ప్రభాతవార్త) :
సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన భద్రత నడుమ సజావుగా, పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో.. 2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంసీసీ అమలు, 144 సెక్షన్ పాటింపుపై రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు, ప్రతినిధులతో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థులు, ఏజెంట్లు పాటించాల్సిన విధానాలపై ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీ అభ్యర్థులు, ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఎంతో కట్టుదిట్టమైన మూడంచెల భద్రత నడుమ పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో నిరంతర నిఘా కెమెరాలు, ప్రత్యేక భద్రతా చర్యలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రాజంపేట పార్లమెంటుకు జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు పుంగనూరు తో కలిపి మొత్తం 79.12శాతం పోలింగ్ నమోదయిందన్నారు. రాయచోటి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో.. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఈవిఎం లను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ మరియు పార్లమెంట్ సెగ్మెంట్ కు విడివిడిగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలలో 14 చొప్పున ఈవీఎం కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశామని, అలాగే రాజంపేట పార్లమెంటు పరిధిలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ప్రత్యేకంగా ఒక కౌంటింగ్ కేంద్రంలో 20 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి టేబుల్ కు ఒక ఏజెంట్ను నియమించుకోవచ్చునున్నారు. కౌంటింగ్ కు మూడు రోజుల ముందే ఏజెంట్ల వివరాలు ఇవ్వాలని కోరారు. ఏజెంట్లు అందరూ ఓట్ల లెక్కింపు రోజున ఉదయం ఏడు గంటలకు కౌంటింగ్ కేంద్రంలో ఉండాలన్నారు. వారికి కేటాయించిన నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రంలో సంబంధిత టేబుల్ వద్దనే ఏజెంట్లు కూర్చోవాలన్నారు. అనవసరంగా అటు ఇటు తిరగరాదని ఇతర కౌంటింగ్ హాల్లోకి ప్రవేశించరాదన్నారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకు అబ్జర్వర్లు, అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూములు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ, 8.30 గంటలకు ఈవీఎం కౌంటింగ్ మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ పరిధిలోకి వచ్చే పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి చిత్తూరు జిల్లాలో లెక్కింపు చేసి వివరాలను ఇక్కడికి పంపుతారన్నారు.అభ్యర్థులు, ఏజెంట్లకు ఐడి కార్డు, బ్యాడ్జి, ఫామ్ 18 జారీ చేస్తామని... అవి చూపించిన వారిని కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ను అనుమతించమన్నారు. కౌంటింగ్ కేంద్రం ఉన్న ప్రాంతాన్ని "నో డ్రోన్ ఫ్లై జోన్" గా ప్రకటించడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో అందరూ ప్రశాంతంగా, క్రమశిక్షణతో ఉండాలని చెప్పారు. కౌంటింగ్ సందర్భంగా నిబంధనలను అతిక్రమించి ఎవరైనా అతిగా ప్రవర్తించిన, ఇబ్బందులు కలగజేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ నెల 25న కౌంటింగ్ స్టాఫ్ కు మొదటి రాండమైజేషన్, జూన్ 2న రెండవ రాండమైజేషన్, అ... 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కౌంటింగ్ ప్రక్రియ అంత కూడా

3 లో

## అగస్త్యేశ్వర స్వామి వసంధోత్సవం





ప్రొద్దుటూరు అర్బన్, మే 24, ప్రభాతవార్త:
స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్శిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు శుక్రవారం తెల్లవారుజామున నుండి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం మండప స్థిత దేవతలకు పూజలు, దీక్షా నిత్యాపాసనహోమములు, నిత్య బలిహరణ మహాపూర్ణాహుతి, వసంతోత్సవం, శ్రీ గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామి ప్రొద్దుటూరు తిరు వీధులలో ఊరేగింపు అనంతరంమధ్యాహ్నం కొవ్వూరు రమేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు వందలాది మంది భక్తాదులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమము నందు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణరెడ్డి సేవా ట్రస్ట్ వారు పాల్గొన్నారు. సాయంత్రం గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామి అశ్వ వాహనంపై ప్రొద్దుటూరు తిరు వీధులలో ఊరేగింపు ధ్వజ అవరోహణము. మూకబలి కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలిసభ్యులు పాల్గొన్నారు.

## శాంతికి విఘాతం కల్పిస్తే ఉపేక్షించం

**కౌంటింగ్ కు రాజకీయపక్షాలు సహకరించాలి**
**రిటర్నింగ్ అధికారి టి. మోహన్ రావు**



3 లో

రాజంపేట అర్బన్,మే 24 ప్రభాతవార్త
కౌంటింగ్ ప్రక్రియలోను, ఫలితాల ప్రకటన తర్వాత రాజకీయ పక్షాలు అధికార యంత్రాంగానికి సహకరించాలని రాజంపేట అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి టి మోహన్రావు కోరారు. శాంతికి వివాదం కల్పిస్తే ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించమని హెచ్చరించారు.జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టరు అధికారి వారి ఆదేశాల మేరుకు

# గ్రామ ఆరోగ్యశాలను తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజరు

పులివెందుల టౌన్, మే 24, ప్రభాతవార్త : పులివెందులలోని నగరిగుట్టలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న శ్రీరామటెంపుల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (గ్రామ ఆరోగ్యశాల)ను శుక్రవారం జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం మేనేజరు రమేష్‌రెడ్డి, అధికారి నారాయణ, ఉప గణాంకాధికారి హరినాత్, మేనేజ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం అధికారి రాజశేఖర్, టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్యసేవలు, అమలులో జరుగుతున్న జాప్యం, లోపాల పరిశీలనలో భాగంగా అధికారులు తనిఖీలు నిర్వహించారు. శ్రీరామటెంపుల్ గ్రామ ఆరోగ్యశాల ద్వారా అందుతున్న ఆరోగ్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ శాంతికుమార్, డాక్టర ప్రత్యూషలను అభినందించారు. ఈ సందర్భనకు ముందు పట్టణ ప్రాథమిక కేంద్రం ఆవరణలో ఆరోగ్య పర్యవేక్షకులు, సామాజిక ఆరోగ్య అధికారులు, బహుళార్థ సాధక ఆరోగ్య సహాయకులు, ఏఎన్ఎం, ఆశాలతో సమావేశం నిర్వహించారు. వైద్య,



ఆరోగ్యసేవలు, వాటి అమలులో జరుగుతున్న జాప్యం, లోపాల నివారణ, తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పనితీరు బాగున్న సిబ్బందిని అభినందించడంతో పాటు పనితీరు సరిగా లేని వారి పట్ల తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ఆరోగ్యం పట్ల అవగాహన మెరుగు పరుచుకోవాలని, తక్కువ ఖరీదు కలిగి స్థానికంగా లభించే సమీకృత ఆహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఒత్తిడిలేని జీవన విధానం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని

## ఈనెలాఖరులోపు పండ్ల తోటలకు దరఖాస్తు చేసుకోండి

### - ఏపీవో సురేంద్రనాథ్‌రెడ్డి



రామాపురం, మే 24, ప్రభాతవార్త:

2024-25 సంవత్సరానికి సంబంధించి మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలోని 5 ఎకరాల లోపు సన్న, చిన్నకారు రైతులు పండ్ల తోటలు పెంపకానికి ఈనెల ఆఖరిలోపు దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండ్ల తోటలు పెంచుకునే రైతులు దరఖాస్తు చేసుకుంటే వారికి చెట్లుతో పాటు మూడు సంవత్సరాల పాటు ఎరువులు, కలుపులు, నీటి వసతి, కూలీల డబ్బు అన్నీ ఉపాధి ద్వారానే పొందవచ్చన్నారు. పండ్ల తోట వివరాలు, నిమ్మ, జామ, సపోట, చీనీ, దానిమ్మ, అల్లనేరేడు, డ్రాగన్‌ఫ్రూట్, టెంకాయ చెట్లు, అలాగే పూల తోటలు పెంచుకోవడానికి మల్లి, రోజా, మునగ చెట్లను రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఏడాదికి మండలానికి ప్రభుఉత్వం 300 ఎకరాలు టార్గెట్ వచ్చిందని ఆయన అన్నారు. గత సంవత్సరం 2023-24లో మండలంలో 315 ఎకరాలు సంబంధించి 112 మంది రైతులకు పండ్ల తోట పెంపకానికి మంజూరు చేశామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరగడానికి సహకరించండి

### - ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర



తంబళ్లపల్లె, మే 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగాయని అదే విధంగా జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని తంబళ్లపల్లె ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర కోరారు. శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో ఆయన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష జరిపారు. జూన్ 4న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో తంబళ్లపల్లె సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమవుతుందని రాజకీయ పార్టీల నాయకులు తమ ఏజెంట్లను ఉదయం 8 గంటల లోపే హాజరుకావాలని ఆపై ప్రవేశం ఉండదని సూచించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయిన తరువాత సాధారణ ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో నిష్పక్షపాతంగా జరిగే కౌంటింగ్‌లో రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు సమన్వయం పాటించి ఎన్నికల అధికారులకు కౌంటింగ్ సజావుగా జరగడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి బ్రహ్మయ్య, అధికారులు, ఎన్నికలలో పోటీ చేసిన పార్టీల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## 25న అంకాళమ్మ గంగమ్మజాతర



పీలేరు, మే 24 ప్రభాతవార్తః మండలంలోని వేపులబైలు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అంకాళమ్మ గంగమ్మ జాతర 25న అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ నిర్వాహకులు

వేపులబైలు గ్రామస్తులు తెలిపారు. జాతర సందర్భంగా అమ్మవారిని విశేషాలంకరణ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో

చాందినిబండ్లును అత్యంత భక్తి శ్రద్దలతో ప్రదర్శించనున్నారన్నారు. ఈసందర్భంగా పీలేరు మండల పరిధిలోని ప్రజలందరూ అమ్మవారి భక్తులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని గాయం నాగభూషణంరెడ్డి ,గాయం మధుసూదన్‌రెడ్డి, గాయం భాస్కర్‌రెడ్డి,వేపులబైలు గ్రామస్తులు కోరుతున్నారు.

## పచ్చిరొట్టె ఎరువుల వినియోగంపై అవగాహన





కమలాపురం, మే 24, ప్రభాతవార్త: అగ్రికల్చర్ ఏడీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఖరీఫ్ సీజన్‌లో మండలాల వారీగా మంజూరైన పచ్చిరొట్టె ఎరువుల వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించాలని రైతు భరోసా సిబ్బందికి ఏడీఏ ఏవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం, వల్లూరు, ఎర్రగుంట్ల, వి.ఎన్.పల్లి ఏవోలు పాల్గొన్నారు.

## చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### - సీఐ చాంద్‌బాషా



వేంపల్లె, మే 24, ప్రభాతవార్త :

ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ చాంద్‌బాషా హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, సిబ్బందితో కలిసి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. అలాగే వాహనాలు తనిఖీ చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విశ్వవిద్యాలయం అభివృద్ధి ప్రశ్నార్థకం



కడప ఎడ్యుకేషన్, మే 24, ప్రభాతవార్త:

వైవీయూ ప్రధాన పరిపాలనా భవనం ఇతర భవనాలు డా.వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయానికి ఇవ్వడం సరైన నిర్ణయం కాదని తక్షణమే వెనక్కు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం పీడీఎస్‌యూ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఉన్నత ప్రమానాలతో వైవీయూకు పేరుందని, పరిశోధనల్లో, విద్యా బోధనల్లో అత్యున్నత స్థాయి పేరుంది. మరే ఇతర విశ్వవిద్యాలయాల్లో లేని విధంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అధ్యాపక బృందం వైవీయూలో ఉంది. వారి పరిశోధనలతో మంచి పేరు వర్సిటీకి వచ్చింది. ఇక్కడ పరిధోధనలు చేసిన విద్యార్థులు అనేక దేశాల్లో పరిశోధకాలుగా ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. డా.వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయానికి తరగతుల నిర్వహణకు గురుకువలం బిల్డింగులు ఇవ్వాలని పీడీఎస్‌యూగా డిమాండ్ చేస్తోందన్నారు. వైవీయూ అభివృద్ధిని దెబ్బ తీయాలనే ఏ నిర్ణయాన్ని విద్యార్థి లోకం సహించడం ఖచ్చితంగా ప్రతిఘటిస్తుందని ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి కుటిల రాజకీయాలు వైవవీయూ మీద రుద్దాలని చేస్తే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్, పీడీఎస్‌యూ నగర కార్యదర్శి గణేష్, పీడీఎస్‌యూ నగర నాయకుడు మనోజ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి చౌడేశ్వరీ అమ్మవారి తిరుణాల

గాలివీడు, మే 24(ప్రభాతవార్త):



మండల పరిధిలోని పూలికుంట గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి తిరుణాల నేటి నుంచి ప్రారంభం కానున్నదని నిర్వాహకులు తెలిపారు. శనివారం రాత్రికి అమ్మవారికి చందినీబండ్లు ఏర్పాటు చేయనన్నారని ఆదివారం బనాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం అమ్మవారిని పూలికుంట, బోరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలలోని వివిధ పల్లెల యందు అమ్మవారిని గ్రామోత్సవాన్ని నిర్వహించారు పూలికుంట రెడ్డివారిపల్లెకు చెందిన రెడ్డివారి వంశస్థులు మొదటి పూజ అమ్మవారికి ఏర్పాటు చేయడంతో తిరుణాల ప్రారంభం కానున్నది.

## రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలి

కొండాపురం, మే 24, ప్రభాతవార్త :

కొండాపురం మండలంలోని ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధుల్లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామాంజులరెడ్డి సూచించారు. కొండాపురం రైతుభరోసా2 కేంద్రంలో శుక్రవారం మండలంలోని ఆయా ఆర్బీకేల ఇన్‌ఛార్జిలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులను పంటల సాగుకు సంసిద్ధం చేయాలని తెలిపారు. మండలానికి 100 క్వింటాళ్ల వేరుశెనగ కాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. క్వింటా ధర రూ.9500 కాగా ప్రభుత్వం రూ.3800 సబ్సిడీ ఇస్తోందని, మిగిలిన రూ.5700 రైతు వాటాగా చెల్లించాల్సి ఉందన్నారు. వేరుశెనగ కాయలు కావల్సిన రైతులు ఆర్బీకేల సిబ్బందిని కలిసి వివరాలు నమోదు చేసుకోవాలని ఏవో రామాంజులరెడ్డి తెలిపారు.

## ఘనంగా అన్నమాచార్యుల 616వ జయంతి వేడుకలు

కడప కార్పొరేషన్, మే 24, ప్రభాతవార్త:



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామిని కీర్తిస్తూ 32వేల కీర్తనలు తాళ్లపాక అన్నమాచార్యుల వారు రచన చేసి తన గాత్రంతో ఆలపించారు. భక్తి సామ్రాజ్యాన్ని నెలకొల్పారు. పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి వేడుకలు శుక్రవారం కడపలో ఘనంగా నిర్వహించారు. కడప మున్సిపల్ హైస్కూలు వద్ద పాత అన్నమాచార్య విగ్రహం స్థానంలో అన్నమాచార్య విగ్రహ పునర్నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులందరూ పెద్దఎత్తున తరలివచ్చి అన్నమాచార్యుల వారి కీర్తనలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు శివ కేశవ, కొవ్వూరు మస్తాన్‌రావు, రాయల్ అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, వి.వి.చలపతి, లక్ష్మణ్‌రావు, రెడ్డిప్రసాద్, బండారు సత్యనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు మునగా సతీష్, మాజీ మహిళా కార్పొరేటర్లు పత్తి రాజేశ్వరి, బండారు నాగమల్లిక, వెంకట కృష్ణ సప్లయర్స్ పట్టాభిరామయ్య, సత్సంగ బృందం, నగర బీజేపీ నాయకులు, బలిజ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ



పీలేరు, మే 24 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని వాల్మీకిపురం పట్టణంలో వెలసిన గ్రామ దేవత శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గ్రామదేవత అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు సక్రమంగా కురిసి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేయినూతల కోనలో వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

పెండ్లిమర్రి, మే 24, ప్రభాతవార్త: మండలంలోని చిన్నదాసరిపల్లెలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. వేద పండితులు మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా కల్యాణం జరిపించారు. ఈ కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించి తరించారు. అధికారి ధర్మకర్త పిండిపాటి హరిప్రసాద్, భక్తులు తహసీల్దారు చంద్రశేఖర్‌వర్మ, సీఐ నాగరాజు, ఎస్సై హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా సిబ్బంది కృషి చేశారు.

## మాధవి ఆసుపత్రిలో ఈహెచ్‌ఎస్ సేవలు వినియోగించుకోండి

పీలేరు, మే 24 ప్రభాతవార్తః పీలేరులోని మాధవి ఆసుపత్రి నందు ఈహెచ్‌ఎస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మాధవి రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వైద్యసేవలు పొందవచ్చునన్నారు. గత పది సంవత్సరాలుగా పీలేరు పరిసర ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు, సంతానలేమితో బాధపడుతున్నవారికి వైద్యసేవలు అందిస్తుంది. అత్యాధునిక ల్యాబ్‌తో పాటు లాప్రాస్కోపిక్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. గతంలో ఎన్నో హైరిస్కు కేసులకు వైద్యం అందజేశారు. ఈహెచ్‌ఎస్ సేవలు అందుబాటులోకి రావడంతో మరెన్ని సేవలు అందించే అవకాశం వచ్చిందని ఈఅవకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మాధవిరెడ్డి కోరారు.

## పంచాయతీ కార్యాలయంలో అత్యవసర సమావేశం

### - వార్డు సభ్యుల అభ్యర్థన మేరకు మరో సారి వాయిదా పడ్డ సమావేశం

కలికిరి, మే 24, ప్రభాతవార్త:




కలికిరి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఈవోఆర్డీ పర్యవేక్షణలో కలికిరి పంచాయతీ ఈవో గురుమోహన్ అధ్యక్షతన పంచాయతీ వార్డు సభ్యుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్ కుమార్‌రెడ్డి మృతి పట్ల పంచాయతీ వార్డు సభ్యులు, అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం ఉప సర్పంచ్ నూరిన్నిసాకు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించే అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో వార్డు సభ్యులందరూ ఏకతాటిగా మాకు 10 రోజులు గడువు కావాలని సమావేశం వాయిదా వేసి మరో సారి జరపాలని ఈవో గురుమోహన్‌ను అభ్యర్థించారు. సభ్యుల అభ్యర్థన మేరకు ఈవో సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, కలికిరి ఎంపీటీసీ బోగేష్, పంచాయతీ వార్డు సభ్యులు హాజరయ్యారు.

## పెండింగ్ లో ఉన్న నాడు నేడు పనులను త్వరితనే పూర్తి చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రసాద్

లక్కిరెడ్డిపల్లె,మే 24,ప్రభాతవార్త:

మండలంలో పెండింగ్లో ఉన్న నాడు నేడు పనులను వచ్చే విద్యా సంవత్సరానికి త్వరితనే పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఏపీ మోడల్ స్కూల్లో జరుగుతున్న సప్లమెంటరీ పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని మాస్ కాపీయింగ్లకు ఎలాంటి చోటు ఇవ్వకుండా పగడ్బందీగా పరీక్ష నిర్వహించాలని సూపరిన్టెంట్,డి వో లకు సూచించారు మండలానికి ఏడాది విద్యార్థులకు పాఠ్య నోటు పుస్తకాల స్టాక్ పాయింట్సు ఆయన పరిశీలించి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పార్టీ పుస్తకాలను ప్రతి పాఠశాలకు అందేటట్టు చూడాలని ఎల్ఈఓ లకు సూచించారు గొల్లపల్లిలోని పెండింగ్ లో ఉన్న మనబడి నాడు-నేడు పాఠశాల నిర్మాణ పనులు ఆయన పరిశీలించారు అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ లు చక్రే నాయక్ వెంకటసుబ్బయ్యలతో మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలకి సంబంధించిన పాఠ్యపుస్తకాలను అన్ని పాఠశాలకు అందేటట్టు చూడాలన్నారు జూన్ 12 తేదీ లోపు పెండింగ్ లో ఉన్న పాఠశాల నిర్మాణ పనులు వేగవంతం చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున సిఆర్పీలు రామ్మోహన్ శశికళ చంద్రకళ సిబ్బంది పాల్గొన్నారు

## త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి సిపిఐ

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లె,మే 24,ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని 2 వార్డు పాత పోస్ట్ ఆఫీస్ వీధిలో గత రెండు వారాలుగా త్రాగు నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ అధికారులు త్రాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు శుక్రవారం లక్కిరెడ్డిపల్లె లోని రెండవ వార్డులోని మహిళలతో కలిసి కాళీ బిందెలతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుండి వివిధ రకాల పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీ అధికారులు ప్రజలు త్రాగునీటి కష్టాలు తీర్చడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు.ఈ ప్రాంత పాలకులు వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీరు అందిస్తామని గత 15 సంవత్సరాలుగా హామీలకే పరిమితమైతున్నారు తప్ప ఆచరణలో ఎక్కడ సాధ్యం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు సమాయత్తం గురించి క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం

## సిబ్బంది, రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని తెలిపిన వ్యవసాయ అధికారి





ముద్దనూరు, మే 24, ప్రభాతవార్త:
ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఖరీఫ్ సీజన్‌కు సమాయత్తం గురించి క్షేత్రస్థాయి సిబ్బందితోసమావేశాన్ని స్థానిక ఏడీఏ వి.వెంకట సుబ్బయ్య అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం నాడు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఏడీఏ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులను అన్ని విధాల సమాయత్తం చేయాలని కోరారు. అలాగే ప్రతి రైతుతో మాట్లాడి ఏయే విత్తనాలు ఎంతపరిమాణంలో కావాలి, అలాగే ఎన్ని క్వింటాల్ కావాలి అని సమావేశాలు నిర్వహించి తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారివెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఆర్బీకే సిబ్బంది క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులతో మాట్లాడి ఖరీఫ్ సీజనులో సాగుచేసే పంటలవివరాలు గురించి అడిగి తెలుసుకోవాలని కోరారు. అలాగే పంట సాగు చేసే సమయంలో విత్తన శుద్ధి ప్రాముఖ్యత తెలిపి ప్రతి రైతు విత్తన శుద్ధి పాటించేలా అవగాహణకల్పించాలని, ఖరీఫ్‌లో సాగు చేసే కంది, పత్తి, జొన్న, కొర్ర, ,మినుము, వేరుశనగా మొదలగు పంటల గురించి అవగాహణ కల్పించాలని తెలిపారు. రైతులకు అన్ని విధాలవారికి అందుబాటులో ఉండి పనిచేయాలని, నిరంతరము వారికి సేవ చేస్తూ పనిచేయాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులకు మమేకమై పనిచేయాలని, అంతర

పంటల ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని, అలాగే ప్రత్తి పంట సాగుచేసే రైతులకు గట్ల వెంబడి రెండు వరుసలు నాన్ బీటి పత్తి విత్తనాలు నాటుకునేలా అవగాహణకల్పించాలని తెలిపారు. నాన్ బిటి వాడటం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించాలని కోరారు. లోతు దుక్కుల ఆవశ్యకత గురించి రైతులకు తెలియజేయాలనిసిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి నవతేజ యాదవ్ మరియు ఆయా గ్రామాల ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారం ఇండియా కూటమిదే

**- భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం**

**- అన్నమయ్య జిల్లా డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్**



రాయచోటి గ్రామీణ, మే 24, ప్రభాతవార్త: రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం సాధించడమే మా లక్ష్యమని అన్నమయ్య జిల్లా డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్‌బాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇండియా కూటమికి అధికారం వచ్చే అవకాశం మెండుగా ఉందని దేశంలోని అన్ని సర్వేలు చెబుతున్నాయని చెప్పారు. అబద్దాలను అభివృద్ధిగా చెప్పుకుంటూ మోదీ కొనసాగించిన వంచన పాలన ఇక చాలని ప్రజలు అనుకున్నారని రాహుల్ గాంధీని ఈ దేశానికి ప్రధానిగా చూడాలనుకుంటున్నారన్నారు. జిల్లాలో జెండా మోసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కుటుంబ సోదర సోదరీమణులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బీసీలకు జరుగుతున్న అన్యాయంపై కలకత్తా కోర్టు తీర్పు హర్షనీయం

**- బీజేపీ ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్**



రాయచోటి గ్రామీణ, మే 24, ప్రభాతవార్త: ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించిన మమతకు చెంప దెబ్బ కలకత్తా కోర్టు తీర్పు బీసీలకు అన్యాయం చేస్తూ వారి రిజర్వేషన్లను రోహింగ్య ముస్లింలకు ఇవ్వడాన్ని రద్దు చేసి మమత లాంటి నాయకులకు తృణమూల్ లాంటి రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పిన కలకత్తా హైకోర్టు రిజర్వేషన్ అనేది పేదరికం వృత్తి సమాజంలో వెనకబాటుతనం ఆధారంగా కల్పించబడితే ఒక మతం ఆధరణ కోసం బుజ్జగింపు రాజకీయాలు చేసి బీసీలకు అన్యాయం చేస్తూ రోహింగ్య ముస్లిం రిజర్వేషన్లు ఇచ్చారు. నిజంగా ముస్లిం సమాజంలో పేదలను ఆదుకోవడానికి పేదరిక నిర్మూలనకు ఎన్నో కార్యక్రమాలు చేయవచ్చు. అవేమీ పట్టించుకోకుండా బీసీల నోట్లో మట్టి కొట్టి మతం సంతృప్తికరణలో భాగంగా రిజర్వేషన్లు ఇచ్చే వారికి కోర్టు కనువిప్పు కలిగించింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ రాజా యాదవ్, మరియు మల్లికార్జున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

పుల్లంపేట, మే 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని అప్పయ్యరాజుపేట సమీపంలోని పెట్రోల్ బంక్ దగ్గర శుక్రవారం ఉదయం రేణిగుంట నుంచి కడప వైపు వెళ్తున్నలారీ డీజిల్ పట్టించుకునేందుకు పెట్రోల్ బంక్ దగ్గర మలుపు తిరుగుతుండగా బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారు. పెనగలూరుమండలం కొండూరు అగ్రహారంకు చెందిన పసుపులేటి సుబ్బ నరసయ్య(40), తోట వెంకటరమణలు పుల్లంపేట మండలం రెడ్డిపల్లిలోని ఏ రైతు పొలంలో డ్రిప్ పైపులుబిగించేందుకు బైక్‌పై వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన లారీ వెనుక చక్రాల దగ్గర ఢీ కొని సుబ్బ నరసయ్య అక్కడికక్కడే మృతి చెందగా వెంకటరమణకు తీవ్ర గాయాలుఅయ్యాయి. గాయపడిన వ్యక్తిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



చాపాడు, మే 24, ప్రభాతవార్త:
మండలంలోని తిప్పిరెడ్డిపల్లె, వి.రాజుపాళెం గ్రామాల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4ట్రాక్టర్లను శుక్రవారం చాపాడు పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండలంలోని వి.రాజుపాళెం, తిప్పిరెడ్డిపల్లి పెన్నాపరివాహక ప్రాంతం నుండి ప్రతి నిత్యం పదుల సంఖ్యలో ఇసుకాసురులు ఇసుక అక్రమరవాణా చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగిస్తున్నప్పటికి ఫారెస్ట్, భూగర్భ శాఖ, రెవెన్యూ సిబ్బంది మౌనం దాల్చడంలో ఆంతర్యమేమిటోననిప్రజలు చర్చించుకుంటున్నారు. ఇసుక ట్రాక్టర్ మొదటి సారి పట్టుబడితే చలానా, రెండవసారి పట్టుబడితే కోర్టుకు సమర్పించాల్సి ఉంది. ఒక ట్రాక్టర్ పలు దఫాలుగా అక్రమఇసుక రవాణాలో పట్టుబడినప్పటికి తహసీల్దార్ చలానాలతో సరిపెట్టుకోవడం గమనార్హం. ఇప్పటికైన సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాల్సి నఅవసరం ఎంతైనా ఉంది.

# రైతులకు అందుబాటులో ఉండాలి



దువ్వూరు, మే 24, ప్రభాతవార్త:
మండల పరిధిలోని 15రైతుభరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందజేయాలనిమండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం దువ్వూరు రైతుభరోసా కేంద్రంలో సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఖరీఫ్ సీజన్‌లో పంట ప్రణాళిక, విత్తనాల పంపిణి, రైతులకు సలహాలు వంటి విశయాలపై వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే ప్రతి రైతుభరోసా కేంద్రంలో వివిధరకాల రసాయనిక ఎరువులను నిల్వ ఉంచుతామన్నారు. వాటిని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులకు విక్రయించాలన్నారు. అలాగే రైతులకు అవసరం అయిన విత్తనాలు,త్వరలో వస్తాయని వాటిని పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు అన్ని రకాల సేవలు అందచేయాలన్నారు. శనివారంనుండి ప్రతి రైతుభరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించి రైతులకు సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని 15రైతుభరోసా కేంద్రాలసిబ్బంది పాల్గొన్నారు.

# చింతకుంట చెరువులో 3 హిటాచీలు స్వాధీనం



దువ్వూరు, మే 24, ప్రభాతవార్త:
గత వారం రోజులుగా చింతకుంట చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న 3 హిటాచీలను స్థానిక తహసీల్దార్‌ఉమారాణి ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు గ్రామరెవెన్యూ అధికారి ఓబన్న తెలిపారు. వివరాల్లోకి వెలితే చింతకుంట చెరువులో కొందరు 3హిటాచీలు ఏర్పాటుచేసి

అక్రమంగా మట్టిని తరలిస్తూ ఉండగా స్థానికులు స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదుమేరకు చెరువులో ఉన్న 3హిటాచీలను సీజ్ చేసి వాటి వద్ద వీఆర్‌ఓలను, గ్రామ సహాయాకులను కాపలా ఉంచారు. అనంతరం రెవెన్యూ శాఖ ఆదేశాల మేరకు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెరువులో ఉన్న హిటాచీల వద్దరెవెన్యూ సిబ్బంది, పోలీసులు కాపలా ఉన్నారు.

# చట్టాన్ని అతిక్రమించవద్దు

## బద్వేల్ రూరల్ సీఐ విక్రమ్ సింహా.ఎస్సై కేసు రాజు



అట్లూరు,మే 24,ప్రభాతవార్త:
ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ప్రతి ఒక్కరూ చట్టాన్ని అతిక్రమించవద్దని చట్టానికి లోబడే జీవించాలని,పాటించాలని చట్టాన్ని బేఖాతరు చేస్తే రఠిన చర్యలు తప్పవని బద్వేల్ రూరల్ సీఐ విక్రమ్ సింహా.ఎస్సై కేసి రేజు హెచ్చరించారు.శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా మండలంలోని ఎస్ వెంకటాపురం కాలనీలో ప్రజలతో సిఐ తమ సిబ్బంది తో కలిసి శుక్రవారం గ్రామస్తులతో సమావేశమయ్యారు.ఎన్నికల్లో శాంతియూతంగా కౌంటింగ్ ముగిసే వరకు ప్రత్యేక పోలీసు నిఘా ఉంటుందని,నలుగురు కి మంచి గుమికూడరాదని తెలిపారు.ఎలాంటి అల్లర్లు,గొడవలకు పాల్పడరాదని,టపాసులు,ఊరేగింపులు నిర్వహించరాదని తెలిపారు.విజయోత్స వ ర్యాలీలు,ఊరేగింపులకు సమావేశాలకు అనుమతులు లేవని తెలిపారు.కౌంటింగ్ ముగిసినా,జూన్ 6 వరకు నిబంధనలు అమల్లో వుంటాయని తెలిపారు.ఎంటతి వారైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.తమ బిడ్డల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి జీవిస్తున్నారు.రెక్కాడితే డొక్కాడని మధ్య తరగతికి చెందిన వారున్నారు.మీరు మీ బిడ్డల భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారు.ఎలాంటి గొడవలు,దురలవాట్ల జోలికి వెళ్లవద్దు.మీ బిడ్డల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది.అని సీఐ కాలనీ వాసులకు కౌన్సి లింగ్ ఇచ్చారు.గొడవలు,అల్లర్లు చేసుకుని జీవితాలను కష్టమయం చేసుకోవద్దు.మీ కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడండి.మీకు మంచి భవిష్యత్తు వుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గోపవరం ఎస్ఐ రవికుమార్,అట్లూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తాగ్రేశరుడు, సమతావాది సంస్కర్త అన్నమయ్య



ప్రొద్దుటూరు అర్బన్, మే 24, ప్రభాతవార్త:
స్థానిక శ్రీరాముటపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో శుక్రవారం పదకవితా పితామహుడు కారణజన్ముడు తాళ్లపాక అన్నమయ్య616వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్నమయ్య చిత్రపటానికి పూర్వ తితిదే సభ్యులు చిప్పగిరి ప్రసాద్, టంగుటూరి మారుతీ ప్రసాద్, పూర్వఅగస్తేశ్వర చైర్మెన్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య 32వేల సంకీర్తనలురచించారని, ప్రస్తుతం 12000మాత్రమే మనకు అందుబాటులో ఉన్నాయని, రాళ్లపల్లి అనంత శర్మ, వేటూరి ప్రభాకర్ శాస్త్రీ మొదలైన వారి కృషి వలన అన్నమయ్య పద సాహిత్యం మనకు లభిస్తున్నదన్నారు. టంగుటూరి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ పండితపామరులకు సులభగ్రాహ్యంగా అన్నమయ్య పదాలను రచించారని, మామూటుమాటలతో గంభీరమైన వేదాంత విశయాలను కూడ చెప్పారన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూతెలుగు నుడికారం, స్వచ్ఛమైన భావ సంపద అన్నమయ్య పదాల్లో అడుగడుగునా కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ భాగవతార్ ఎడవల్లి రమణయ్య, రాష్ట్రభాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, కోశాధికారి భోగా గంగాధర్, ఉపాధ్యక్షులు సాయికుమార్, వారాధి మధు, విశ్రాంత వ్యాయామధ్యాపకులు ఓబుళరెడ్డి,ఉపాధ్యాయులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ వారికి విశేషపూజలు





బద్వేలు అర్బన్ ,మే 24 ప్రభాతవార్త :
పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మఅమ్మవారి ఆలయంలో వైశాఖమాసం పురస్కరించుకుని మూడవ శుక్రవారం ఆలయ కమిటి సభ్యులు దర్శి సుబ్బరాజ,మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్,సబ్‌జైల్ సూపరింటెండెంట్ శ్రీహరి, వడ్లపూటి నాగభూషణం, ఊరిబిండి మనోహర్‌రెడ్డి,అశోక్‌కుమార్‌రెడ్డి, బీరం రవిశంకర్‌రెడ్డితో పాటు పలువురు కమిటి సభ్యులతో పాటు ఆలయ పూజారి ప్రదీప్‌కుమార్ శర్మమంత్రోచ్చారణ మధ్య దుర్గమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల పూజలు వైభవంగా నిర్వహించారు.కనకదుర్గమ్మ అమ్మవారికి చేపట్టిన మామిడిపండ్ల అలంకారం పలువురిని ఆకట్టుకుంది. పలువురు భక్తులు అమ్మవారినిదర్శించుకున్నారు. భక్తులకు ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందించారు.అలాగే బ్రహ్మసూత్ర శ్రీ మల్లేశ్వరస్వామి వారికిప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వాసవిమాత అమ్మవారికి

## వైభవంగా ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం

బద్వేలు అర్బన్ , మే 24 ప్రభాతవార్త :
వైశాఖమాసం సందర్భంగా శుక్రవారం ఒడింబియ్యం వల్లింపు కార్యక్రమం

ఆర్యవైశ్య మహిళా మండలి అద్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మిల ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడిబియ్యం వల్లించడం కార్యక్రమాన్ని వైభవంగానిర్వహించారు.శుక్రవారం ఆర్యవైశ్యవర్తకసంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ మరియు కమిటిసభ్యుల ఆద్వర్యంలో వాసవిమాత అమ్మవారికి తెల్లవారుజామున వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు.అలాగే సాయంకాలం అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం బచ్చు నాగేశ్వరరావు వీరి సతీమణి నాగలక్ష్మి మరియు నూతి వెంకటసుబ్బయ్య, సతీమణి లక్ష్మిదేవి, అలాగే సూర్య వెంకటసుబ్బయ్య సతీమణి రేష్మ వీరితోపాటుఎలకంటి వెంకటసుబ్బయ్య వీరి సతీమణి వెంకటసుబ్బమ్మ, గొంట్ల శ్రీనివాసులు సతీమణి కుమారి,చీదెళ్ల వెంకసటుబ్బయ్య సతీమణి సుబ్బరత్నాలు,బచ్చు సుబ్రమణ్యం, సతీమణి పార్వతమ్మ,

చిన్ని రాజేష్,సతీమణి కళ్యాణి, తుమ్మలపెంట సుబ్బరాజా సతీమణి కోటేశ్వరమ్మ, బొగ్గవరపు వెంకటక్రిష్ణ, సతీమణి పావణి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.పలువురు మహిళలు వాసవిమాతను దర్శించుకుని అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో జూటరు పద్మ, మల్లేశ్వరి, కళ్యాణి, వందవాసి ధనమ్మ, గొంట్ల కుమారి, బచ్చు నాగలక్ష్మి, తులసి లక్ష్మిదేవి, కొండపల్లి నవ్య, దొంతంశెట్టి శిరీష, వెంకటసుబ్బమ్మ,తులసివసుంధర, చలపాటి క్రిష్ణకుమారి, తోటంశెట్టి రూపాదేవి, కందుకూరి సుబ్బరత్నాలు, తదితరులు పాల్గొన్నారు



# నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు, అర్బన్ సిఐ ఎపి.మస్తాన్

మైదుకూరు మే 24, ప్రభాతవార్త :
సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంధర్బంగా జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశిల్ ఆదేశాల మేరకు శుక్రవారం మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మకాలనీలో అర్బన్ సిఐ.ఎపి మస్తాన్ తన సిబ్బంది తో కలిసి అక్కడ ప్రజలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సంధర్భంగా ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కౌంటింగ్ ముగిసే వరకు శాంతియుతంగా ఉండాలని, ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడకూడదని,144సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురికి మించి గుమిగూడి ఉండరాదని తెలిపారు.టపాసులు,ఊరేగింపులు నిర్వహించరాదని తెలిపారు.విజయోత్స వ ర్యాలీలు,ఊరేగింపులకు సమావేశాలకు అనుమతి లేదని తెలిపారు.ఉల్లంఘనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా కఠనచర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మకాలనీలో ప్రతి ఒక్కరు కష్టపడి జీవిస్తున్నారని,రెక్కాడితే గాని డొక్కాడని మధ్యతరగతి వారున్నారని, మీరు మీపిల్లల కోసం కష్టపడుతున్నారని,అలాంటి మీరు ఎలాంటి గొడవలు,దురలవాట్ల జోలికి వెళ్లి మీబిడ్డల భవిష్యత్తు నాశనం చేసుకొవద్దని కాలనీవాసులను హెచ్చరించారు.

# అనాధవృద్దులకు అన్నదానం




బద్వేల్ అర్బన్,మే 24,ప్రభాతవార్త:
అట్లూరు మండలంలోని కామసముద్రం గ్రామానికి చెందిన మద్దిక పెద్ద మునిరెడ్డి,రామలక్ష్మమ్మ కుమారుడు మహానంద రెడ్డి వర్ధంతి సందర్భంగా పేద వృద్దులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం బద్వేల్ లోని తెలుగుగంగ రోడ్ లో ఉన్న ఆనంద నిలయం వృద్దుల ఆశ్రమంలో నిర్వహించారు.మంచికి మానవత్వానికి మారుపేరుగా చిన్న వయస్సులో మహానంద రెడ్డి నిలిచారు.ఇటు బంధువులలోనే కాకుండా అటు సమీప గ్రామ ప్రజల మనుషలలో కూడా చెరగని ముద్ర సంపాదించుకున్న ఆయన ధనన్యులు.ఎంతోమందికి సహాయ సహకారాలు అందించిన మహానంద రెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని స్నేహితులు బంధువులు సమీప గ్రామాలకు చెందిన ప్రజలు బాధ హృదయంతో నిర్వహించారు.అందరి మనుసలలో చిరస్థాయిగా స్థానాన్ని సంపాదించుకోగలిగిన మహానందరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని మనస్పూర్తిగా మరొక్క మారు అందరము కోరుకుందాం.ఈ కార్యక్రమంలో మద్దిక తీరుపాత్రెడ్డి,వెంకటసుబ్బమ్మ చిన్న మునిరెడ్డి,లక్ష్మీకాంతమ్మ,డాక్టర్ శిరీష,డాక్టర్ శివశంకర్ రెడ్డి శ్రీకృష్ణ హాస్పిటల్ బద్వేల్,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి యూఎస్ఏ,బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దేవాలయం సెక్రటరీ రమేష్ సేవలు అబినందనీయం

**: ఉత్తమ సెక్రటరీగా కొలిశెట్టి రమేష్‌కు ఘన సత్కారం**



బద్వేలు అర్బన్ ,మే 24 ప్రభాతవార్త :
బద్వేలు పట్టణంలో పోరుమామిళ్ల రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మిదేవాలయంలోఆలయ సెక్రటరీగా అమ్మవారి సన్నిధిలో అనేక సంవత్స రాలుగా సేవలందించిన కొలిశెట్టి ఆదినారాయణ గుప్తా(రమేష్)సేవలను అభినందిస్తూ శుక్రవారం వాసవిమాత సన్నిధిలో ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు,అవోపా సెక్రటరీ సి.వి.నాగేశ్వరరావు తో పాటు పలువురు కమిటి సభ్యులు అమ్మవారి సన్నిధిలో రమేష్‌కు ప్రత్యేక పూజలునిర్వహించి ఉత్తమ సెక్రటరీగా మెమెంటోను అందజేస్తూ శాలువాతోఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు,

అవోపా సెక్రటరీ సి.వి.నాగేశ్వరరావు, సముద్రాల పుల్లయ్య, మడియాల వెంకటసుబ్బయ్య, సోమిశెట్టి వీరవెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొలిశెట్టి ఆదినారాయణ, మహాలక్ష్మి దేవాలయం సెక్రటరీగా అనేక సంవత్స రాలుగా సేవలందిస్తూ దేవాలయంఅభివృద్ధికి వారి శక్తివంచన లేకుండా కృషిచేయడం, ప్రతి సంవత్స రం దసరా ఉత్స వాలు కూడా వైభవంగా నిర్వహిస్తూ దానధర్మాలకు ప్రతీకగా అనేక సేవా కార్యక్రమాలలో వారివంతు సేవలందిస్తూ బద్వేలు ప్రాంత ప్రజల ఆధరాభిమానులుపొందిన రమేష్ సేవలను గుర్తించివారికి ఉత్తమ ఆలయ సెక్రటరీగా మెమెంటోను అందజేయడం తమకెంతో ఆనందదాయకంగాఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.